భూమి కూడా లేదన్న విషయం  అందరికీ తెలుసు  కానీ.......నువ్వు  నా బాకీ పూర్తిగా తీర్చే ఉపాయం చెప్తాను వింటావా?" అలా అంటున్న గ్రామంలోని షావుకారు వెంటకటేశం వైపు, యాభైఏళ్ళ సుబ్బయ్య అనే  వ్యక్తి జాలిగా చూశాడు.

"చెప్పండి బాబూ.........మీరెలా చెప్తే అలా చేస్తాను" నెమ్మదిగా అన్నాడు సుబ్బయ్య.

షావుకారు వెంకటేశం కళ్ళు, సుబ్బయ్య ప్రక్కనే అమాయకంగా నిల్చున్న అందమైన పదహారేళ్ళ సుఖీల మీదున్నాయి.  సుశీల సుబ్బయ్య కూతురు.

రచ్చబండ మీద కూర్చున్న గ్రామపెద్దల వైపు, జనంవైపు చూసి చెప్పడం ప్రారంభించాడు షావుకారువెంకటేశం.

"సుబ్బయ్య నా బాకీ తీర్చాలంటే చిన్న పరీక్ష.......ధర్మ  పరీక్ష..........మనం కాలితో తన్నే రెండు గులకరాళ్ళే యీ సమస్యని పరిష్కరిస్తాయి."

"గులకరాళ్ళు సమస్యని పరిష్కరించడమేమిటి?" జనం ఆసక్తిగా నక్కజిత్తుల షావుకారు వైపు చూడసాగారు.

"ఇదిగో........చూడండి.......నా చేతిలోని ఖాళీ సంచి" ఆ ఖాళీ సంచిని అందరికీ చూపించి-

"ఈ సంచిలో ఒక నల్ల గులకరాయి, ఒక తెల్ల గులకరాయిని వేస్తాను సుబ్బయ్య కూతురు సుశీల ఈ రెండు రాళ్ళలో ఒక రాయిని తియ్యాలి"

"రాయిని తీస్తే   ఏవవుద్దట?" అమాయకంగా ప్రశ్నించాడో వ్యక్తి.  పెళ్ళాం అవుతుంది. సుశీల నల్లరాయి తీసిందనుకో...........సుశీల నా రాయి తీసిందనుకో........సుశీల తండ్రితోనే వుండిపోతుంది.  .........అప్పు తీరిపోతుంది ఈ రాళ్ళల్లో ఏదో ఒక రాయిని సుశీల తియ్యడానికి ఒప్పుకోక పోతే మాత్రం సుబ్బయ్యనిజైల్లో  పెట్టిస్తాను బలవంతంగా దాన్ని లాక్కెళతాను" ఖరాఖండిగా చెప్పాడు షావుకారు వెంకటేశం.

"ఇందులో ఏదో మడత పేచీ వున్నట్టుందిరోయ్" జనం గుసగుస లాడుకుంటున్నారు.

అంతకంటే చేయగలిగింది కూడా లేక మిన్నకుండి పోయారు.

సుబ్బయ్య అదృష్టాన్ని అతని కూతురు సుశీల అదృష్టాన్ని నల్లరాయి, తెల్లరాయి ద్వారా ఆ భగవంతుడే నిర్ణయిస్తాడనుకున్నారు.

షావుకారు గబుక్కున నేలమీద కొంగి అక్కడున్న గులకరాళ్ళ గుట్టలోంచి రెండు గులకరాళ్ళని తీసి సంచిలో వేశాడు ఆ షావుకారు చర్యని ఎవరూ గమనించకపోయినా సుబ్బయ్య కూతురు సుశీల గమనించి షాక్ తిన్నది.

షావుకారు నేలమిద నుంచి తీసి సంచిలో వేసినవి రెండూ నల్ల గులకరాళ్ళే!

అందరివైపు చూస్తూ ఆ సంచీలోని గులకరాళ్ళని  ఆడిస్తూ ఆ సంచిని సుశీల ముందుంచి

"ఒక రాయి తియ్యి" అన్నాడు.

సుశీల నిస్సహాయంగా తన తండ్రివైపు చూసింది.

సుబ్బయ్య కూతురివైపు చూసి కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు.

సుశీల ముందుకు కదిలింది.

అందరి కళ్ళూ, సుశీల చేతివేళ్ళ మీదే వున్నాయి.

ఏం జరుగుతుంది?

రచ్చబండ న్యాయస్థానంలో జరిగే అరుదైన వింత రాతి తీర్పుది స్టోన్ జడ్జిమెంట్" చెప్పటం ఒక్క క్షణం ఆపి వూపిరి పీల్చుకున్నాడు దేశ్‌ముఖ్.

సూటిగా నిశాంత కళ్ళల్లోకి చూశాడు.

"సుశీలకు తెలుసు. ఆ బ్యాగ్‌లో వున్నవి రెండూ నల్ల గులకరాళ్ళేనని.......ఏం చేస్తుంది చెప్పు? ఆ రాయిని తియ్యటానికి నిరాకరిస్తుందా? షావుకారు మోసపూరితమైన చర్యను బయటపెట్టడానికి వూరుకుంటుందా? లేక నల్లరాయినే తీసి తను ఆ వయసు మీరిన షావుకారికి భార్యగా ఆయిపోయి తన తండ్రిని బాకీ నుండీ రక్షిస్తుందా? అదే పరిస్థితుల్లో నువ్వే వుంటే ఏం చేస్తావు?" సోఫాలో నిశాంత మొహంలోకి చూశాడు దేశ్‌ముఖ్.

ఒక వ్యక్తిలోకి ఉపాయం ........యుక్తికి పదును ...........మేథస్సుకో ఛాలెంజ్.......

తనప్పుడు యుక్తితో సమాధానం చెప్పి దేశ్‌ముఖ్‌ని మెప్పించాలి అప్పుడే తనను దేశ్‌ముఖ్ వుపయోగించుకుంటాడు అలా వుపయోగించు కున్నప్పుడే తన ప్రయోజనం, తన ఊరి బాగు నెరవేరుతుంది.

ఎలా యీ సమస్యని పరిష్కరించాలి? ఎలా క్షణాలు నిశ్శబ్దంలో కరిగిపోతున్నాయి.

నిశాంత ఒక ఆయుధంగా తనకి పనికివచ్చేది లేనిది దీంతో తేలి పోతుంది అని దేశ్‌ముఖ్ ఆలోచిస్తున్నాడు.

***(ప్రియమైన పాఠకులారా! మీరూ ఆ సమస్యకి పరిష్కారం ఆలోచించండి. మీరు మేథస్సుకి చిన్న పరీక్ష ఇది- రచయిత)***

రెండు నిమిషాలు గడిచాయి.

నిశాంత ఆలోచనల్నుంచి తేరుకుంది.

"నేనయితే ముందు "నాతండ్రిని కాపాడలనుకుంటాను. కాపాడతాను. అంతటిలో ఆగను నన్ను కాపాడుకొనే ప్రయత్నం కూడా చేస్తాను" అంది నిశాంత చిన్నగా నవ్వుతూ.

దేశ్‌ముఖ్ కళ్ళు ఒక్క క్షణం మెరిశాయి.

"షావుకారు దుర్మార్గుడు. ఆ సంచిలోంచి ఒక గులకరాయిని తీయనంటే ఊరుకోడు. ఆ రచ్చబండ దగ్గరున్న ప్రజలు కూడా వూరుకోరు. అప్పు తీర్చక, సుశీల నిచ్చి పెళ్ళి చేయకపోతే ఎలా వూరుకుంటాడు? కనుక సుశీల ఆ సంచిలో చేయిపెట్టి ఏదో ఒక రాయి తీసి తీయాలి.... అది అనివార్యం.

ఇకపోతే షావుకారు మోసపూరితమైన చర్యను బయట పెట్టటానికి పూనుకోవొచ్చు. దాని మూలంగా రభస......గందరగోళం చోటు చేసుకుంటాయి.

ఒకవేళ షావుకారు చర్య మోసపూరితమైందని రుజువు చేస్తే ఏమవుతుంది? షావుకారిని అక్కడున్న ప్రజలు మందిలించి, అందరీ చూస్తూండగా వాళ్ళే ఒక నల్లరాయిని, తెల్లరాయిని తీసి సంచిలో వేస్తారు.

అప్పుడు సుఖీల సంచిలో చేయి పెట్టి ఒక రాయిని తీసిందనుకోండి అది నల్లరాయి అయితే? సుఖీల తండ్రి రుణ విముక్తుడవుతాడు కానీ సుశీల షావుకారుకి భార్య కాక తప్పదు."

నిశాంత రీజనింగ్‌వింటూ అప్రతిభుడే అయ్యాదు దేశ్‌ముఖ్. నిజానికి దేశ్‌ముఖ్‌కి కూడా ఆ సమస్యకి పరిష్కారం తెలీదు.

"మరయితే సుశీల ఏం చేయాలంటావ్?" అడిగాడు దేశ్‌ముఖ్ ఆసక్తిగా.

"నిజానికి షావుకారు చేసిన మోసం సుశీల పాలిట వరం షావుకారు ఆ మోసం చేయకపోతేనే సుశీల అదృష్టం 50 శాతం దురదృష్టం 50 శాతం అయ్యేవి" నవ్వుతూ అంది నిశాంత.

దేశ్‌ముఖ్ నిశాంతకేసి విస్మయంగా చూశాడు. నిశాంత తిరిగి చెప్పటం ప్రారంభించింది.

"సుశీల రచ్చబండ దగ్గరకు చేరుకుంటుంది. అలవోకగా కిందకు చూస్తుంది. అక్కడ రకరకాల రంగుల్లో వున్న గులకరాళ్ళ గుట్ట వుంది. రకరకాల రంగుల్లో కాకపోయినా తెలుపు-నలుపు రంగులున్న గులకరాళ్ళు వుంటాయి గదా?"

సుశీల షావుకారువైపు, తన తండ్రివైపు అక్కడున్న ప్రజలవైపో సారి చూస్తుంది.

ఆపైన సంచిలో చేయి పెడుతుంది. బ్యాగ్‌లోని సుశీల చేయి బయటకు రావటానికి కొన్ని క్షణాలే సమయం ఆ అతికొద్ది సమయంలో ఆమె తీసుకొనే నిర్ణయం మీదే ఆమె భవిష్యత్ ఆధారపడి వుంటుంది.

సుశీల చేయి నెమ్మదిగా బయటకు వస్తోంది ఆమె చేతిలో ఒకే ఒక్క గులకరాయి వుంది.

కంగారుని, గాభరాని నటిస్తూ, చేతిని పైకి తీసి, ఆ గులకరాయిని కిందకు వదిలేసింది.

ఆ గులకరాయి మిగతా రాళ్ళలో కలిసిపోయింది!

"తీసిన తెల్లరాయి పొరపాటున కిందపడిపోయింది" అని గట్టిగా చెబుతుంది సుశీల గాభరాగా కిందకు వంగి వెళుకుతూ.

"నువ్వు తీసింది తెల్లరాయా?" షావుకారు ముందుకొస్తాడు అనుమానంగా.

"కావలిస్తే చూసుకో నీ దగ్గరున్న బ్యాగ్‌లో నల్లరాయి వుంటుంది" అని అంటుంది.

షావుకారు షాక్ తింటాడు.

ఏం చేయాలో తోచక పిచ్చెక్కిపోతాడు.

నువ్వు తీసి పొరపాటున జారవిడిచింది తెల్లరాయనేముందని సహజమయిన ఆసక్తితో అక్కడున్న ప్రజలు అడుగుతారు.

సంచిలో ఉన్నది తెల్లరాయి అయితే, నేను జారవిడిచింది నల్లరాయి అవుతుంది. సంచిలో వున్నది నల్లరాయి అయితే నేను జారవిడించింది తెల్లరాయి అవుతుంది గదా అని.

సుశీల చటుక్కున సంచిలో చేయి పెట్టి నల్లరాయిని తీసి అక్కడున్న ప్రజలందరికీ చూపిస్తుంది బస్....అంతే.....వ్యాపారి కథ కంచికి, కనుబొమల్ని ఎగురువేస్తు చెప్పింది నిశాంత.

ముందు తను విన్న దేమిటో దేశ్‌ముఖ్‌కి అర్థంకాలేదు. అర్థంకాగానే అతను అనుభూతించిన ఉద్వేగం బహుశా అతని లైఫ్‌లోనే అరుదైనది కావచ్చు!

ఈ పల్లెటూరి చదువులేని పిల్లలో ఇన్ని తెలివితేటలా.......? ఇంత మేథస్సా ఇంత సమయస్ఫూ ర్తా? ఇంతా యుక్తా?

ఈ వయస్సుకే ఈ పిల్లలో ఎంత మెచ్యూర్టీ? ఎంత పరిణతి?

నిశాంతని చూస్తుంటే కలిగిన ఎగ్జయిట్ మెంట్ తీవ్రత ఆయన నరనరానికి పాకిపోయింది.

ఎందుకో నిశాంతను చూస్తుంటే ఆయనలో చిరు భయం చోటుచేసుకుంది.

ఆమె మీద అనంతమైన గౌరవం......గగుర్పాటు......తనకు తెలిసిన లోకంలోని అత్యున్నతమైన మేధా సంపత్తిముందు నిల్చున్నప్పుడు కలిగే గౌరవం, భయం, గగుర్పాటు......

"ఇంక్రిడిబుల్.......ఫెంటాస్టిక్.......పాబ్యులస్" ఆనందోద్వేగంతో అన్నాడాయన

తను ఎలాంటి యువతి కావాలని కోరుకున్నాడో, సరిగ్గా అలాంటి యువతే ఈమె!

అందం, ఆకర్షణ, గ్రేస్, తెలివితేటలు, సమయస్ఫూ ర్తి, యుక్తి, ఉపాయం........ఇవి ఈమెలో ఎలా ప్రోదిచేసుకున్నాయి.

ఈ పిల్లకి తన ఎంపైర్‌ని అప్పజెపితే..........? నో డౌట్.........దాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్‌ని చేస్తుంది

థాంక్స్ గాడ్.......ఎట్‌లాస్ట్ ఐ గాట్........

"ఏమిటి ఆలోచిస్తున్నారు?" అడిగింది నిశాంత.

"నలభై ఏళ్ళ క్రితం.......సరిగ్గా నలభై ఏళ్ళ క్రితం.......సుశీల తన తండ్రి చేసిన అప్పు కోసం, పెట్టిన పరీక్షలో నెగ్గలేక, బలిపశువులా షావుకారుతో వెళ్ళిపోయింది. రెండు నెలల తర్వాత ఉరేసుకుని చనిపోయింది" దేశ్‌ముఖ్ గొంతులో అంతులేని విషాదం.

నిశాంత ఆశ్చర్యపోయింది.

సుశీల నిజంగా వుండేదా?

"అప్పుడే నేను తెలుసుకున్నాను........మనిషి బ్రతకడానికి ఒక్కటే చాలదు, తెలివితేటలు, యుక్తి, ఉపాయం కావాలని"

"మీరు తెలుసుకున్నారా? ఎలా? ఇంతకీ సుశీల.......?"

"అవును..........సుశీల నా అక్క......." ఆయన కళ్ళలో నీళ్ళు

"నమ్మలేకపోతున్నాను సార్!"

"నమ్మలేని నిజం అది ఇది........! నీ తెలివితేటలు ఆ రోజు నా అక్క సుశీలకి వుండి వుంటే, నాకు ఈ రోజు నా అనేవాళ్ళు కరువయ్యేవారు కారు......."

దు:ఖంతో పూడుకుపోయిన కంఠంతో అంటున్న ఆయన్ని చూసి నిశాంత నిర్ఘాంతపోయింది.

"మహాభారతం నువ్వు చదివే వుంటావ్.  పాండవులకు విలువిద్య నేర్పడానికి ఆడవిలోకి తీసుకెళ్ళినప్పుడు, వృక్ష శిఖరాగ్రం వైపు  చూసి లక్ష్యాన్ని ఛేదించమని చెప్పాడు. ధర్మరాజు, భీముడు, నకులుడు, సహదేవుడు.......వీళ్ళు నలుగురూ చెట్టు కొమ్మల వైపు, ఆకుల వైపూ చూశారు.  చెట్టుకొమ్మమీదున్న పక్షినీ, పక్షి కంటినీ చూసి, బాణం ఎక్కుపెట్టిన వాడు అర్జునుడు ఒక్కడే.........! ఇప్పుడు అర్జునుడు మనిషిలోని ఏకాగ్రతకు గుర్తు! అర్జునుడు సంధించిన బాణం అతని ఆశయానికి గుర్తు ! అర్జునుడు సంధించిన బాణం అతని ఆశయానికి గుర్తు

దాన్నే మనం ఇంగ్లీషులో చెప్పుకుంటే ఆ అశయమే ఆ ఏకాగ్రతే  క్రియేటివ్ ప్రోసెస్.

క్రియేటివ్ ప్రోసెస్..........సృజనాత్మక రీతికి మూలం ఆలోచన.  ఆ సృజనాత్మమైన ఆలోచనకు ప్రధాన కారణాలు రెండు.

ఒకటి ఇమాజినేటివ్ ఫేజ్.  రెండు ప్రాక్టికల్ ఫేజ్. అర్జునుడు ఏకాగ్రత ఇమాజినేటివ్ ఫేజ్ అయితే, బాణంతో గురిచూసి కొట్టడం ప్రాక్టికల్ ఫేజ్ ఇప్పుడు నువ్వు సాల్వ్ చేసిన నల్లరాయి, తెల్లరాయి ప్రాబ్లమ్ కూడా ఈ కేటగిరీలోనిదే నీ ప్రాక్టికల్ ఫేజ్‌లో నల్లరాయిని ఎవరూ చూడకుండా రాళ్ళ గుట్టపై జారవిడవటం.

ఇమాజినేటివ్ ఫేజ్‌లో ఆలోచనకు రూపకల్పన చేయటం, ఆ ఆలోచనని విశ్లేషించుకోవడం ప్రధానం ప్రాక్టికల్ ఫేజ్ ఆ అలోచనని క్రమ బద్ధీకరించి అచరించడం ప్రధానం.

థింకింగ్ సమ్‌థింగ్ డిఫరెంట్........విలక్షణంగా ఆలోచించగలిగినా వాడే రిస్క్‌ని ఎనలైజ్ చేసుకుని ప్రాక్టికల్ సొల్యూషన్‌కి తన బ్రెయిన్‌ని వినియోగించగలిగినవాడే లైఫ్‌లో అందలాన్ని అందుకుంటాడు. అది ఏ రంగమైనా కావచ్చు.

జీవితంలో ప్రతి పాయింట్ దగ్గర ఒక ప్రశ్న నిన్ని ప్రశ్నిస్తుంది ఆ ప్రశ్న సమస్య రూపంలో కావచ్చు, సంక్లిష్ట పరిస్థితి రూపంలో కావచ్చు ఆ పరిస్థితిలో నువ్వు వెతుక్కోవాల్సింది రైట్ అన్సర్ కోసం.

The right answer approach becomes deeply ingrained in our thinking. Life is ambiquo us: there are many right answers- all depending what you are looking for. But if you think there is only one right answer then you'll stop looking

## as soon as you find one

నీకో చిన్న కథ చెప్తాను విను......

ఒక ఎలిమెంటరీ స్కూల్లో డ్రాయింగ్ టీచర్, డ్రాయింగ్ బుక్‌లో వున్న కొని బొమ్మల్ని చూపెడుతూ ఇక్కడ ఒక యిల్లు, పువ్వులు, మేఘాలు, అకాశం బొమ్మలున్నాయి. వీటికి తగిన రంగుల్ని ఎంపిక చేసుకుని వెయ్యండి అని చెప్పింది.

స్టూడెంట్స్ అందరూ బొమ్మలకు రంగులు వేసి తమ పుస్తకాల్ని తిరిగి టీచర్ కిచ్చారు. ఆబొమ్మల్ని , ఆ రంగుల్ని వెరిఫై చేసి మార్కులేస్తున్న టీచర్ తేజ అనే స్టూడెంట్ వేసిచ్చిన బొమ్మలు, రంగులూ చూసి అడ్డంగా ఇంటూ కొట్టేసింది.

తేజని కోప్పడింది టీచర్.

బొమ్మలకు నువ్వు వేసిన రంగులు సూటబుల్ కలర్స్‌కావు గడ్డి రంగు ఆకుపచ్చ. నువ్వు వేసింది గ్రే. ఆకాశం రంగు నీలం.....నువ్వు వేసింది పసుపురంగు........ఇట్స్ టూ బ్యాడ్ అంది టీచర్.

ఆ మాటకి తేజకి కోపం వచ్చింది.

నేనా బొమ్మలకు ఒరిజనల్ కలర్స్ వేశాను. నేను ఉదయాన్నే మాగార్డెన్లోకి రాగానే నాకు అవకాశం, గడ్డి అలాగే కన్పిస్తాయి. టీచర్ విస్తుపోయి చూసింది తేజ వైపు ఆలోచనలో పడింది, చాలాసేపటికి గానీ అవిడ తేరుకోలేకపోయింది.

జీవితంలో వాస్తవంకన్నా అనుభవం చాలా గొప్పది. ఎక్స్‌పీరియన్స్ ఈజ్ దిరైట్ ఆన్సర్. ఒప్పుకుందావిడ" చెప్పడం ముగించాడు దేశ్‌ముఖ్.

"ఈ కథలో నీతి లేదు. నిజం వుంది" చటుక్కున చెప్పింది నిశాంత.